Vol/సంపుటి: 1 | No./సంచిక: 328 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 27 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# జూలై 2న

# ముహూర్తం ఖరారు

**రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్న పొంగులేటి, జూపల్లి**

- ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలొద్దనే ప్రాంతీయ పార్టీ పెట్టలేదు
- తమ సర్వేలో 80% ప్రభుత్వ వ్యతిరేకత
- కేబినెట్ మంత్రులను కూడా మనుషులుగా చూడని కేసీఆర్
- ఏఐసీసీ సమావేశంలో పొంగులేటి ఫైర్






న్యూఢిల్లీ,జూన్ 26(యదార్థవాది):ఖమ్మం జిల్లా కీలక నేత,మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా ప్రకటించారు.జూలై 2 న రాహుల్ గాంధీ సమక్షంలోనే తాను కాంగ్రెస్ కండువా కప్పుకుంటానని స్పష్టం చేశారు.సోమవారం రాహుల్ గాంధీని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జూపల్లి కృష్ణారావు సహా పార్టీకి చెందిన 35 మంది కీలక నేతలు కలిశారు.ఢిల్లీ వెళ్లి వీరంతా ఏఐసీసీ కార్యాలయంలో సమావేశం అయ్యారు.సమావేశం తర్వాత పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక ఏ మార్గంలో వెళ్లాలనే అంశంపై అనేక మంది అభిప్రాయాలు తీసుకున్నానని పొంగులేటి చెప్పారు.జూపల్లితో కలిసి అనేక సభలు సమావేశాలు నిర్వహించి,ప్రజలు ఏం కోరుకుంటున్నారనే అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు.గత మూడు నెలలుగా సర్వేలు చేయించుకున్నామని,80 శాతానికి పైగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఉందని అన్నారు.ఒక పార్టీ పెట్టే అంశంపై కూడా చాలా మందిని అడిగినట్లు చెప్పారు.పార్టీ పెడితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలుతుందని,అలా జరగకుండా చూడాలని చాలా మంది చెప్పారని అన్నారు.తన అనుచరులు,ప్రజల అభిప్రాయం మేరకు తాను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పదవులు ఇవ్వలేదని పార్టీ మారానని అనడం సరి కాదని అన్నారు.తెలంగాణ వస్తే మంచి జరుగుతుందని సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నా మిగతా 2లో..



# తెలంగాణ ఆచరిస్తే.. దేశం అనుసరిస్తుంది

**రాష్ట్రంలో రూ.3,500 కోట్ల లూలూ గ్రూప్ పెట్టుబడులు..**

**సంస్థ కార్యకలపాలను ప్రారంభించిన కేటీఆర్**

**హైదరాబాద్, జూన్26 (యదార్థవాది)** రాష్ట్రం ఏర్పడిన తర్వాత తలసరి ఆదాయం రెట్టింపయిందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నదని చెప్పారు. వరిసాగులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని వెల్లడిరచారు. హైదరాబాద్ బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో లూలూ గ్రూప్ రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో లూలూ సంస్థ పెట్టుబడులతో టూరిజం పెరుగుతుందని భావిస్తున్నామన్నారు. తెలంగాణలో పండే పత్తి దేశంలోనే అత్యున్నతమైనదని చెప్పారు. చేపల ఉత్పత్తిలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో అతిపెద్ద ఆక్వా హబ్ సిద్ధమవుతున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని వెల్లడిరచారు. రూ.300 కోట్లతో మెగా డెయిరీ ప్లాంట్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 10 వేల ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిరచారు. తెలంగాణ ఆచరిస్తున్నది, దేశం అనుసరిస్తున్నదని వెల్లడిరచారు. తెలంగాణలో రూ.3500 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు లూలూ గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ చెప్పారు. ఫుడ్‌ప్రాసెసింగ్ అండ్ ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడిరచారు. మూడు వేలకోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో షాపింగ్‌మాల్ ఏర్పాటుచేస్తామన్నారు. ఇప్పటికే లూలూ మాల్‌కు సంబంధించి 80 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో షాపింగ్ ప్రారంభిస్తామని చెప్పారు.



## భారీ కాన్వాయ్‌తో సోలాపూర్‌కు చేరుకున్న కేసీఆర్

హైదరాబాద్ జూన్26(యదార్థవాది) ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనకు బయల్దేరారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుంచి రోడ్డు మార్గాన రెండు ప్రత్యేక బస్సులు, 600 కార్లతో కూడిన భారీ కాన్వాయ్‌తో బయలుదేశారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు ఉన్నారు. మధ్యాహ్నం మహారాష్ట్రలోని ధారాశివ్ మిగతా 2లో..

## యువ న్యాయవాదులు నిలదొక్కుకోవాలి




2 లో..

- నెలకు ఐదు వేల పారితోషికం విడుదల
- వైఎస్సార్ లా నేస్తం అందజేత
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

## రావణ కాష్టంలా మారిన రాష్ట్రం



- ఎన్నో అరాచకాలు జరుగుతున్నా సమీక్ష జరపరా
- వీడియో పంచుకున్న చంద్రబాబు
- సీఎం జగన్ ను విమర్శిస్తూ చంద్రబాబు ఘాటు స్పందన
- నాలుగేళ్ల నరకం అంటూ కొన్ని ఘటనలను ఉదహరించిన టీడీపీ అధినేత
- సీఎం మౌనానికి కారణమేంటి అంటూ ఆగ్రహం

2 లో..



## ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా లింబ్రాది

హైదరాబాద్ జూన్26(యదార్థవాది) తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ ఆర్ లింబ్రాదిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. గత ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి పదవీ కాలం ముగిసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. మరో వైపు మిగతా 2లో..

## కేసీఆర్‌ను జైలుకు పంపుతారా!

- చిప్పకూడు తిన్నోడు నీతులు చెబుతున్నాడు
- ఉప్పల్ బ్రిడ్జి ఆలస్యానికి కేంద్రమే కారణం
- కేంద్ర మంత్రిగా అంబర్ పేట బ్రిడ్జిని పూర్తి చేయలేని కిషన్ రెడ్డి
- మోడీ అసమర్థతకు బ్రిడ్జి నిర్మాణాలే ఉదాహరణ
- 23 ఏళ్లలో కేసీఆర్ తో పెట్టుకున్నోడు బాగుపడలేదు
- నడ్డా వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్



2 లో..

## పార్లమెంట్‌లో పీవోకేపై తీర్మానం

**పీవోకేను భారత్‌లో కలపాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడి**



న్యూఢిల్లీ జూన్ 26 (యదార్థవాది) జమ్మూ కశ్మీర్‌పై పాకిస్థాన్‌కు ఎలాంటి అధికారం లేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం స్పష్టం చేశారు. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)ని భారత్‌లో కలపాలని ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ ఉందని ఆయన అన్నారు. జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడారు. పీఓకే భారత్‌లో భాగమేనని, అది అలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు. పీఓకే భారతదేశంలో అంతర్భాగమని భారత పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించబడిందని, జమ్మూ కశ్మీర్‌లో ఎక్కువ భాగం పాకిస్థాన్ ఆక్రమితంలో ఉందన్నారు. జమ్మూ కశ్మీర్ లో ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతుంటే, పీవోకేలో ప్రజలు ఎన్నో బాధలు ఎదుర్కొంటున్నారన్నారు. వారు భారత్ తో ఉండాలనే డిమాండ్ చేస్తున్నారన్నారు.

ఉన్న చెయూత మత్తు పదార్థాల నిరోధక కార్యాలయం వద్ద నుండి ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శర్వాణి, ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు యువత బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. భవిష్యత్ కోసం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం చట్టాలపై అవగాహన కలిగించారు. మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకున్నా, విక్రయించినా పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ తదితర కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు ముస్తఫా రియాజ్, గోపి, సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**పెద్దపెల్లి, జూన్ 26 (యదార్థవాది):** టీడబ్ల్యూజెఎఫ్ పెద్దపెల్లి జిల్లా కమిటీ జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావును హైదరాబాద్ రోలింగ్ హిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ త్వరలోనే జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అలాగే జిల్లాలోని నియోజకవర్గ ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్, రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫణి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని వినోద్, మారం తిరుపతిరెడ్డి, సుల్తానాబాద్ మండలం అధ్యక్ష కార్యదర్శులు పల్ల మహేష్, నూక రామదాసు, పిట్టల పరమేష్, దాసోహం గోపికృష్ణ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వికలత్వం నివారణపై అవగాహన



**గన్నవరం, జూన్ 26 (యదార్థవాది):** గన్నవరం వెలుగు కార్యాలయంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వికలత్వం నివారణకు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వికలత్వమునకు కారణాలు నివారణ సంబంధించి అంశాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలను అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ డీ.ఈ.డీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ కోర్సు చదవడానికి ఇంటర్మీడియట్ విద్యార్హత ఉండాలని తెలిపారు. ఈ కోర్సుచదివినవిద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, ప్రత్యేక ఉపాధ్యాయులుగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ఈ కోర్సుకు కేంద్ర ప్రభుత్వ సామాజిక సాధికారత మంత్రిత్వశాఖ గుర్తింపు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్, ఐకెపి ఎ.పీ.యమ్ మాధవి, పిసి.నాగలక్ష్మి, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**కీసర, జూన్ 26 (యదార్థవాది):** మేడ్చల్ జిల్లా కీసర మండలం లోని నాగారం మున్సిపాలిటీ పరిధి ప్రభుత్వ పాఠశాలలో శ్రీ శ్రీ శ్రీ భవానీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయం వారి చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదలు తెలియజేశారు. చైర్మన్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, చారిటబుల్ ట్రస్ట్ బృందం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించకుండా, కేవలం అధికంగా విద్య ఒత్తిడి చేయడం వల్ల విద్యార్థులు భయాందోళనకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయన తెలిపారు. లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్రరాము గౌడ్, డాక్టర్ సాల్మన్ రాజ్ లాతోకలసి దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మహత్యలను నివారించి, విద్య ఒత్తిడిని తగ్గించి, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ నేతృత్వంలో ఈ నెల 28 న అప్ "చలో బాసర ట్రిపుల్ ఐటీ" నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భవిష్యత్తు గురించి భవ్యమైన కలలు కని ఐఐఐటీలో చేరిన విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకోవడం కలచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. దీనికి కారణం వినాశకాలపు విద్య విధానాలే అని పేర్కొన్నారు. భావి భారత దేశానికి నిజమైన సంపద విద్యార్థులేనని, వారికీ ఎలాంటి ఒత్తిడి లేకుండా నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్య ను అందించి ప్రపంచ మేధావుల



ప్రసంశలు అందుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన మొదటి పని విద్య ప్రక్షాళన, భోదన, పరీక్షా విధానం, ఒత్తిడి తగ్గించడం వంటి విషయాలతోపాటు నీరజ కమిటీ నివేదికను అమలు చేయాలనీ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. బుర్ర రాము గౌడ్‌మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలతోపాటుకార్పొరేట్ కళాశాలలు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కళాశాలలు నడుపుతూ విద్యార్థులకు సరైన వాతావరణం లేకుండా విపరీతమైన చదువు ఒత్తిడి గురి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ పేద విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ఐఐఐటీలో చేరుతున్నారని, వారికీ సరైన సౌకర్యాలు కల్పించకుండా ఒత్తడికి గురి చేయడంతోనేఆత్మహత్యలుచేసుకుంటున్నారనిఅయన తెలిపారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఎందుకు చర్యలుచేపట్టడం లేదని అయనప్రశ్నించారు. డాక్టర్‌సాల్మన్‌రాజ్ మాట్లాడు తూ బలవన్మరణాలను నివారించేందుకు విద్యార్థులను చైతన్య పరిచే బాధ్యత ప్రభుత్వానిదేనని, ప్రతి కళాశాలలో మానసిక వైద్య నిపుణులు నియమించి కౌన్సెలింగ్ ఇప్పించాలని కోరారు. ఈ నెల 28న అప్ చలో బాసర ట్రిపుల్ ఐటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సాల్మన్ రాజ్ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఆప్ అధికార ప్రతినిధి ప్రవీణ్ గౌడ్, ఆప్ నేతలు పరీక్షన్ రాజ్, టి.రాకేష్‌సింగ్, ఎండి.మొబిన్, తేజ, సోహైల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష క్యాంపు సమావేశం



**ఉంగుటూరు, జూన్ 26 (యదార్థవాది):** ఉంగుటూరు మండలములోని ఆముదాలపల్లి గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు వి. సరోజినీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధముగా ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే దిశగా నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమం జగనన్న సురక్ష అని అన్నారు. జూలై ఒకటవ తేది నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దారు ఆధ్వర్యంలో ఒక టీం, ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఒక టీం రోజుకు రెండు సచివాలయాలను సందర్శించి, వాలంటీర్లు యాప్ లో ప్రజలు అడిగిన సేవలను పరిశీలించి అర్హులైన వారికి ధృవపత్రాలు, ఇతర సేవలు అందజేస్తారు అన్నారు. అనంతరం ఎం.పి.డి.ఓ జి ఎస్ వి శేషగిరిరావు మాట్లాడుతూ వాలంటీర్లు గృహాలను సందర్శించినప్పుడు, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లకు సంబంధించిన డాక్యుమెంట్స్ సేకరించి సచివాలయాలకు అందచేసి టోకెన్ జనరేట్ చేయాలి అని తెలిపారు. ఈ సేవలను ప్రజలకు ఉచితంగా అందచేయాలన్నారు. ప్రజా సమస్యలలో ముఖ్యంగా కుల ఆదాయ, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుడి ధృవీకరణ పత్రం, ఆధార్ మొబైల్ అనుసంధానం, సి.సి.కార్డు, మ్యూటేషన్ లావాదేవీలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వాలంటీర్లుకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ డి. బాపినీడు, సభ్యులు ఎం. అమీర్ బాష, ఇ. ఓ జి. సత్య సాయి బాబు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజయ్ నివాస్ లో ఎమ్మెల్యే పర్యటన



**హయత్ నగర్, జూన్ 26 (యదార్థవాది):** వర్షాకాల ప్రభావం వల్ల నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కాంపు కార్యాలయంలో ఆదేశించిన విషయం విదితమే. నియోజకవర్గం పరిధి కొత్తపేట డివిజన్ ప్రజయ్ నివాస్ ఫెస్ 1 కాలనీ వాసులను కలిసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే. పలు సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక ఎమ్మెల్యేని అభ్యర్థించిన కాలనీవాసులు. వర్షా కాలంలో పై కాలనీల నుండి వచ్చే వరద నీటి ప్రవాహం కట్టడికి సరియైన ఔట్ లెట్ లేకపోవడంతో కాలనీలో వరద నీరు వచ్చి చేరుతోందని తెలిపారు. రాబోయే వర్షా కాలాన్ని వరదల ఉధృతిని దృష్టిలో పెట్టుకొని మా కాలనీ సమస్యని పరిష్కరించాలని దేవిరెడ్డిని కోరారు. పై విషయమై స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇప్పటికే సమస్యల పరిష్కారం దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేశామని డివిజన్ ప్రజలు నియోజకవర్గం కాలనీల వాసులు చింతించవలసిన పని లేదని తెలిపారు. వరదనీరు ఆగకుండా ప్రక్కనే స్ట్రామ్ వాటర్ లైన్ వేయడం జరుగుతుందని అన్నారు. దాదాపు 150మీటర్ల మేర నూతనంగా లైన్ వేయడం జరుగుతుందని తెలిపారు. సకాలంలో పనుల పూర్తికి కృషి చేస్తున్నామని పనులు పూర్తి అయిన వెంటనే ఎలాంటి వరదనీటి సమస్యలు ఉండవని కాలనీ వాసులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ సీనియర్ నాయకులు ఒరుగంటి వెంకటేష్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు శ్వేతారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సాయి గౌడ్ శరీన్ మాలతి కాలనీవాసులు రామారావు ప్రసాద్ లింగేశ్వర్ శ్రీనివాస్ తదీతరులు పాల్గొన్నారు.

# ఘనంగాసాహు మహారాజ్ జయంతి




- బహుజన రాజ్యం సాధించాలి
- వచ్చే ఎన్నికల్లో బీసీలకు 70 సీట్లు
- సిరిసిల్ల అసెంబ్లీ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్

**ముస్తాబాద్, జూన్ 26 (యదార్థవాది):** బహుజన సమాజ్ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో రాజర్షి ఛత్రపతి సాహూ మహరాజ్ 149వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్దవెల్లి స్వామిగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జయంతి సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్హాపూర్ సంస్థానంలో రాజుగా చత్రపతి సాహూజీ మహారాజ్ అనేక సంస్కరణలకు మార్గదర్శిగా నిలిచారని సామాజిక అసమానతలు రూపు మాపెందుకు తన రాజ్యంలో మొట్టమొదటి సారిగా రిజర్వేషన్‌లను అమల పరిచారన్నారు. అమలులోకి తెచ్చిన రిజర్వేషన్ విధానాన్ని భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ముఖ్యమైన వాటిని పొందుపరచారని తెలిపారు. మహనీయుల మార్గంలోనే డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా తెలంగాణ రాష్ట్రములోని పేదలకు రాజకీయ, రాజ్యాంగ ఫలాలను అందించేందుకుత్యాగపూరితమార్గదర్శకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని తెలియజేశారు. సిరిసిల్ల నియోజకవర్గం నుండి స్వతంత్రం వచ్చిన నుండి నేటికీ బీసీలు ఒక్కరు కూడా ఎమ్మెల్యే కాలేదన్నారు. రానున్న ఎన్నికల్లో 70 స్థానాల్లో బీసీలు ఎమ్మెల్యేలుగా గెలవాలనే కృత నిశ్చయంతో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కుమార్ ఆలోచనలను అమల్లోకి తేవడానికి నియోజకవర్గంలోని బహుజనులంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 2009 నుండి ఇప్పటివరకు ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ సిరిసిల్ల తనకు రాజకీయంగా జన్మనిచ్చిందని పదే పదే ప్రకటించడం వలన ఈ ప్రాంతంలోని బీసీలను రాజకీయాలకు దూరం చేస్తున్నారని అర్థం చేసుకోవాలన్నారు. బీసీల మంచి కోరే చిత్తశుద్ధి ఉంటే సిరిసిల్ల నియోజకవర్గంలో బీసీలకు అవకాశం కల్పిస్తారా అని కేటీఆర్ కు సవాల్ విసిరారు. సిరిసిల్ల నియోజకవర్గ చరిత్రను మార్చాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా రాజకీయంగా బహుజనులంతా ఏకమై రాబోయే ఎన్నికల్లో ఒక బీసీ ఎమ్మెల్యేను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు రమేష్, యాదగిరి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాజు, బివిఎఫ్ కన్వీనర్ సురేష్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు భాను, ఉపాధ్యక్షుడు నరేందర్, భాస్కర్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా చత్రపతి సాహుమహారాజ్ జయంతి

**హుస్నాబాద్, యదార్థవాది:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ కేంద్రంలో రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలుకు 28 ఏళ్ల వయసులోనే తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి సమాన అవకాశాలకు పునాదులు వేసిన మహనీయులు చత్రపతి సాహు మహారాజు విద్య యొుక్క ప్రాముఖ్యతను గుర్తించి విద్యాసంస్కరణ కమిటీ ఏర్పాటు చేసి 1917 లోనే ఉచిత నిర్బంధ విద్యా అమలు చేశారని, అంతేకాకుండా తన రాజ్యంలో కులాంతర మతాంతర వివాహాల చట్టం తీనుకువచ్చి ప్రజాస్వామ్య విలువలకు పునాదులు వేశారు హిందూ పిల్లల జోగిని వ్యవస్థను నిరోధించే చట్టం తెచ్చి వివక్ష అంటరానితరం నిషేధించి కొల్లాపూర్ సంస్థానాన్ని ఎన్నో మిగతా రాజ్యాల కంటే ఆధునిక భావాలతో అభివృద్ధి పదంలో నడిపారని అన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఎలగందుల శంకర్, ప్రధాన కార్యదర్శి తొందూర్ సాయి, తేజ, నియోజకవర్గ కార్యదర్శి మైల తిరుపతి, నియోజకవర్గ ఈ సి మెంబర్స్ మారపల్లె సుధాకర్, జేరిపోతుల రవీందర్, హుస్నాబాద్ అధ్యక్షుడు దుండ్రా రాంబాబు, మల్లంపల్లి సెక్టార్ అధ్యక్షుడు సంచల విక్రం, సుధాకర్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

### పెంచిన వేతనం వెంటనే అమలు చేయాలి



**కొండపాక/కలెక్టరేట్, యదార్థవాది:** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో రూ.2000 పెంచుతున్నట్లు ప్రకటించి జీవో విడుదల చేశారు. కానీ నేటికీ 18 నెలల అయినప్పటికీ వేతనాలజీవో అమలు కావడం లేదని వెంటనే అమలు చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు.. సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయ ఏవో రహమాన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి కళావతి మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 8 విడుదల చేసినప్పటికీ ఆ జీవోలో నిర్దిష్టంగా ఎప్పటినుండి జీవో అమలు చేస్తారో స్పష్టత లేదన్నారు. 2022 మార్చి అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుండి ఏరియర్స్ తో సహా కార్మికులకు చెల్లించాలన్నారు. కొత్త వెనూకి బడ్జెట్ పెంచాలని పెండింగ్ బిల్లు తక్షణ విడుదల చేయాలని, కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని మధ్యాహ్న భోజన నిర్వహణకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులే తక్కువ అవి కూడా నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అప్పుల ఊబిలో కోరుకు పోతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రోజు మూడు కోడి గుడ్లు పెట్టలేదన్న సాకుతో కార్మికులను వేధిస్తూ తొలగిస్తున్నారని మరోపక్క గుడ్డు పెట్టడానికి అంగీకరించని స్వచ్ఛంద సంస్థ పై ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. అక్షయపాత్రకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ నిర్ణయం అమలు అయితే కార్మికులందరూ రోడ్డున పడతారని తక్షణమే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వమే పాఠశాలలకు గుడ్లను అదనంగా బడ్జెట్ ను కేటాయించలని అన్నారు. జూన్ 20 నుండి కొత్త మెనూ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని ఇప్పుడు మేనూకే కేటాయించిన బడ్జెట్ సరిపోడం లేదని పైగా కొత్త కిచిడి మిక్స్ డ్ వెజిటేబుల్ కర్రీ వెజిటేబుల్ బిర్యానీ వారానికి ఒకసారి, మూడు కోడిగుడ్లు పెట్టాలని నిర్ణయించిందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మధ్యాహ్న భోజన కార్మికులు శశిరేఖ, కనకలక్ష్మి, యమునా, లలిత, రేణుక, నాగలక్ష్మి, పద్మ, రేణుక, భాగ్యలక్ష్మి, భూలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్, జూన్ 26 (యదార్థవాది): ఉప్పల్ స్కైవాక్ ప్రారంభించడానికి మంత్రి కేటీఆర్ వచ్చిన సంగతి తెలిసిందే. అయితే మంత్రికి స్వాగతం పలుకుతూ భారీ ఎత్తున ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పోటాపోటీగా రౌండ్ కట్ బ్యానర్లను ఏర్పాటు చేశారు. దీనిపై జి హెచ్ ఎం సి అధికారులు జరిమానా విధించారు. మూడు బ్యానర్లకు ఎమ్మెల్యేకు రూ.15 వేలు జరిమానా, ఒకదానికి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పై ఐదు వెలు జరిమానా విధించారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ అవగాహన..



ఎడపల్లి, జూన్ 26 (యదార్థవాది): ఎడపల్లి మండలము ఎమ్మెస్సీ ఫారం గ్రామం నందు రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కంపటీషన్ అవగాహన కార్యక్రమాన్ని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రైతు సంఘ అధ్యక్షులు లింగం గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కంపటీషన్ గురించి యువతకు అర్థమయ్యేలా వివరించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి.హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా..తెలంగాణ యువ శక్తిని మేల్కొలిపే దిశగా.రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్.. 60 ప్రశ్నలు.. 60 నిమిషాలు.. ఆన్లైన్ పరీక్ష02 జూలై, 2023,10:00 AM-6:00 PM యువత అంతా ఈ పరీక్షకు రిఫరల్ కోడ్ 1076 ను వాడి రిజిస్టర్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా యువతకు తెలపడం జరిగింది. రిజిస్ట్రేషన్ వెబ్ లింక్ తో కూడిన ఎస్ఎంఎస్ ను పొందడానికి మిస్డ్ కాల్ ఇవ్వవలసిన నెంబర్ 7661899899. మరిన్నివివరాలకు కోసం వెబ్ సైట్ rajivgandhiyouthquiz.com లేదా 9603333533 నంబర్ కు సంప్రదించండి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రైతు సంఘ అధ్యక్షులు లింగం, నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నవీన్, రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి, మోహన్ రెడ్డి, నేహాల్, రూపేష్, విజయ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే పుస్తకాల పఠనం చేయించిన ఉపాధ్యాయులు



మోర్తాడ్, జూన్ 26 (యదార్థవాది): మండలంలోని ధర్మోరా ఉన్నత పాఠశాలలో నేడు పఠనోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ అందించిన సూచనల మేరకు తెలుగు భాష ఉపాధ్యాయుడు పఠాని గంగాధర్ గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులకు అందించి చదివించారు. ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు నీతి కథలు, వార్తా పత్రికలు, శతక పుస్తకాలు అందుబాటులో ఉంచి చదివించారు. 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు తెలుగు పాఠ్యపుస్తకంలోని ఉపవాచక పాఠ్యాంశాలను చదివించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులుగా ఉపాధ్యాయ బృందం గణేష్ గౌరవ్, రవికాంత్, క్రాంతి కుమార్ ఎం.రాజేశ్వర్ గంగా మోహన్ బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మకు శవయాత్ర



కరీంనగర్, జూన్ 26 (యదార్థవాది): కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ముదిరాజ్ సంఘం నేతలు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్ కెమెరామెన్ ను నిర్బంధించి దాడి చేశారంటూ కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మకు చెప్పుల దండ వేసి గ్రామంలో శవయాత్ర నిర్వహించారు. తమ కులానికి చెందిన వ్యక్తిని బూతులు తిట్టిన కౌశిక్ రెడ్డిని వెంటనే పదవి నుంచి తొలగించి,కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ నేతలు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు నెల్లి రాజేశం ఉపాధ్యక్షులు రాగం రాజు కార్యదర్శి నెల్లి శ్రావణ్ కోశాధికారి నెల్లి రవీందర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకట్ల సుధాకర్ కోశాధికారి నెల్లి కన్నయ్య ముదిరాజ్ యూత్ అధ్యక్షులు నెల్లి శ్రావణ్ ఉపాధ్యక్షులు కనకట్ల మహేష్ కోశాధికారి కనకట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి కర్రె పోచి రామ్ రాజీనామ



కోటగిరి, జూన్ 26(యదార్థ వాది): బిజెపి పార్టీ చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు కర్రె పోచిరాం సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ ఇప్పటి వరకు ఎస్సీ వర్గ వర్గీకరణ చెయ్యక పోవడంపై బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నమ్మకం లేక మాదిగ (దండోరా) కులానికి న్యాయం చేయక పోవడంతో బిజెపి పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధపడ్డానని సమావేశంలో అన్నారు. ఇకముందు ఎమ్మార్పీఎస్ నాయకులకు ఏకతాటిపై తీసుకొస్తూ ఎమ్మార్పీఎస్ పటిష్టత కోసం నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవాబు పేటకు వచ్చిన ప్రవీణ్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం కోసం ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చే హామీలను ప్రవీణ్ రెడ్డి ప్రజలకు వివరించారు. అనంతరం పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీలో ప్రవీణ్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ



కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డితో పాటుగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టు మల్ల రవీందర్,అధికార ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి,నవాబు పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు

### పెర్కిట్‌లో నిర్వహించిన ఇంటింటికి..

## బీజేపీ కార్యక్రమంలో ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్, జూన్ 26 (యదార్థవాది): భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిర్వహిస్తున్నటువంటి ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెర్కిట్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు పైడి రాకేష్ రెడ్డి పాల్గొని వారు ప్రజలకు వివరిస్తూ బిజెపి ప్రపంచంలోనే రాజకీయ పార్టీలలో గొప్ప పార్టీ అని, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఈ దేశం కోసం, ఈ ధర్మం కోసం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని,గౌరవాన్ని ప్రపంచ దేశాలు సైతం కొనియాడే విధంగా కృషి చేస్తున్నారని. దీనికి నిదర్శనం మొన్నటికి మొన్న అమెరికాలో కాంగ్రెస్ హౌస్ లో జరిగినటువంటి సంఘటనే నిదర్శనమని. అంతేకాకుండా భారత దేశ ప్రధానులలో ఏ ప్రధాని ఈజిప్టుకు వెళ్లలేదని ఈజిప్టుకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి అక్కడి అత్యున్నతమైన పురస్కారాన్ని ఇవ్వడం 140 కోట్ల భారతీయులకు గర్వకారణమని. కావున ప్రజలు మరోసారి భారత ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, బిజెపి ఆర్మూర్ పట్టణ కార్యదర్శి గూగులోత్ తిరుపతి నాయక్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పసుపుల సాయికుమార్, ఉపాధ్యక్షులు సాయినాథ్ రెడ్డి, పెరంబదూర్ వాసు, పరశు రాం గౌడ్, పసుపుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కృష్ణ ప్రసాద్

### తెలంగాణ మోడల్ లో ఏపీ అభివృద్ధి కోసం చేరాను: ఆర్కాట్



తిరుపతి, జూన్ 26 (యదార్థవాది): కాపు సంక్షేమ సేన ద్వారా ఒకే కులానికి సేవ చేసేవాడినని అన్ని కులాలకు సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో తెలంగాణలో సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితుడినై ఆంధ్ర ప్రదేశ్ ను కల్వకుట్ల చంద్రశేఖర రావు అభివృద్ధి చేస్తాడన్న నమ్మకంతో బిఆర్ఎస్ లోకి చేరానని ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కాపు సంక్షేమ సేనకు రాజీనామా చేసి బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ రిటైర్డ్ ఐఏఎస్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నానని తెలిపారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో 175 కి 175 స్థానాలలో పార్టీని బలోపేతం చేస్తామని ఆశాభం వ్యక్తం చేశారు. గతంలో లయన్స్ క్లబ్ వాకర్స్ క్లబ్ తదితర సేవ సంస్థలలో ప్రధాన భూమిక పోషించానన్నారు. అలా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పార్టీలో అందరినీ కలుపుకు పోతూ యువతకు పెద్దపీట వేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. తనను మొట్టమొదట గుర్తించిన స్వర్గీయ రామిరెడ్డి ద్వారా సేవ చేయడానికి జనంలోకి సేవా సంస్థల ద్వారా నాయకుడిగా అడుగు పెట్టానన్నారు. నేడు రాజకీయ ప్రస్థానాన్ని తోట చంద్రశేఖర్ రిటైర్డ్ ఐఏఎస్, వారధిగా బిఆర్ఎస్‌లో చేరి రాష్ట్ర నేతగా తాను కొనసాగుతున్నానని ఆర్కాట్ తెలియజేశారు. కెసిఆర్, కేటీఆర్ ల దేశ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.

# పులికాట్ పై లోకేష్ అసత్య ప్రచారం

- మత్స్యకారులపై కపట ప్రేమ
- ఓట్ల కోసమే లోకేష్ డ్రామా
- ఎంపీ గురుమూర్తి



తిరుపతి, జూన్ 26 (యదార్థవాది): సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పులికాట్ ముఖద్వారం పూడిక తీత గురించి పరుష పదజాలంతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన హామిని విస్మరించారు అనే లోకేష్ విమర్శలను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. గూడూరు నియోజకవర్గం రాయదొరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారం వద్ద పూడిక తొలగించే కార్యక్రమానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు సూచనలతో ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్న విషయం అందరికీ విధితమే ఇటీవల కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖను సంప్రదించగా కేంద్ర మత్స్యశాఖ అనుమతుల కోసం లేఖ రాసారని మత్స్యశాఖ అనుమతి వచ్చిన వెంటనే ఆర్థిక శాఖ అనుమతితో రూ.128 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన భాగస్వామ్యంతో పూడిక తీత పనులు జరుగుతాయి అని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ఈ విషయాన్ని ప్రజలకి తెలియజేస్తున్న విషయం పాపం లోకేష్ కి తెలిసినట్లు లేదు, మాట్లాడేందుకు సమస్యలు ఏమి లేక నోటికొచ్చింది మాట్లాడటం చేతికి రాసిచ్చింది చదవడం ఊక దంపుడు ఉపన్యాసాలతో మత్స్యకారులపై కపట ప్రేమ వలకబోస్తున్నాడని ఎంపీ గురుమూర్తి ఎద్దేవా చేసారు. సముద్రంలో చేపల వేట నిషేధ సమయంలో ఉపాధి కోల్పోయే అర్హులైన మత్స్యకారులకు అండగా ఉండేందుకు వైయస్సార్ మత్స్యకార భరోసా పథకంతో 21 నుంచి 60 సంవత్సరాల వయసు కలిగిన 1.32 లక్షల మందికి మత్స్యకార భరోసా కింద 10 వేల రూపాయలు అందిస్తూ మత్స్యకారులకి ఏదైనా మేలు చేసిన ప్రభుత్వం ఉందంటే అది జగన్మోహన్ రెడ్డి ఆదర్శంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని ఆయన అన్నారు.

# మత్తు రహిత సమాజాన్ని నిర్మించాలి

### ఉస్మానియా ప్రొఫెసర్ డా.ప్రతిభా లక్ష్మీ



హైదరాబాద్, జూన్ 26(యదార్థ వాది): మత్తు పదార్థాలను బహిష్కరించి మత్తురహిత సమాజాన్ని నిర్మించాలని ప్రముఖ వైద్య నిపుణురాలు, ఉస్మానియా దవాఖాన జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మీ అన్నారు. సోమవారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు, యువకులకు, అధ్యాపకులకు మాదకద్రవ్యాల వాడడం వల్ల వచ్చే అనర్థాలు నియంత్రణ అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రముఖ మానసిక నిపుణురాలు సైకాలజిస్ట్, లైఫ్ కోచ్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ చిన్మయి తమ్మారెడ్డి, సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఆంటోనీ సంగయరాజా, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ టెల్లా ఏ.మురళీ మోహన్, కళాశాల సంస్కృత విభాగం హెచ్ఓడి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అపర్ణ రాజ్ హన్స్, ప్రముఖ యోగ ట్రైనర్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కో-ఆర్డినేటర్ ఎస్ఆర్ కె.శాస్త్రి తదితరులు ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్, సి.రాజేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

రాములు,కాశ తిరుపతి, గుంటి ఎల్లయ్య, బోయిని మల్లవ్వ,సాది మాధవరెడ్డి, యూత్ నాయకులు గట్టు ప్రశాంత్,రెడ్డి యాదగిరి,వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొల్లూరి రాజు, గ్రామ శాఖల అధ్యక్షులు చింతపూల నరేందర్ పటేల్,గాదెపాక సునీల్, వడియాల సుధాకర్ రెడ్డి, కుతుబోద్దిన్,నరాల రాజయ్య, వంటకాల సంపత్ రెడ్డి, మాచమల్ల రమణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, వరికోలు సంతోష్,మల్లేశం,రఘు బాబు గుంటి అయిలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నార్సింగిలో బిజేపి ప్రచారం



రాజేంద్రనగర్, జూన్ 26 (యదార్థవాది): మహాజన్ సంపర్క అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు నార్సింగి మున్సిపాలిటీ పరిధి కోకాపేట్ ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరి పాలనలో సాధించిన విజయాలను వివరిస్తూ ముందుకు సాగడం జరిగిందని చిక్కిరి బిక్షపతి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం కోకాపేట్ బూత్ అధ్యక్షులు కుమ్మరి చెన్నయ్య శక్తి కేంద్రం ఇంచార్జ్ చిక్కిరి బిక్షపతి యాదవ్ ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ మండే నాగేష్ బుచ్చిరెడ్డి శివరాజు కావలి సురేందర్ సొంటి శేఖర్ పూజ జి.రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



మదనాపురం, జూన్ 26 (యదార్థవాది): మదనాపురం మండలంలోని కర్వేన తాండాకు చెందిన కేతావత్ భాస్కర్ నాయక్ తండ్రి సొమ్లా నాయక్ 40సంవత్సరాల వ్యక్తి విద్యుత్ షాక్ తో సోమవారం మృతి చెందాడు. మృతుని బార్య చిన్నలక్ష్మి పిర్యాదు మేరకు ఎస్సై మురళీ కేసును నమోదు చేసి వివరాలు తెలిపారు.సోమవారం దాదాపు ఏడు గంటల ప్రాంతాన భాస్కర్ నాయక్ తమ తమ్ముడైన రవి నాయక్ పొలంలోకి మలవిసర్జనకు వెళ్లాడని,ఆ పొలం భూమిలో ఆదివారం గాలులకు తెగిపడ్డ మోటార్ వైర్లు కింద పడిపోవడంతో చూసిన భాస్కర్ నాయక్ వైరును చుడుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు ఎస్సై మురళి వెల్లడించారు.

## మాదిగ ఐక్యవేదిక నేతల సమావేశం



ధర్మారం, జూన్ 26 (యదార్థవాది): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో సోమవారం రోజున తెలంగాణ మాదిగా ఐక్యవేదిక ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల28వ తేది బుధవారం ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధర్మారం మండలం మాదిగ ఐక్యవేదిక నూతన కమిటీని వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాదిగ నాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాదిగ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చుంచు మల్లేశం మరియు మహిళా కళాకారిని ఒల్లాల వాణి హాజరవుతున్నారని మాదిగ ఐక్యవేదిక పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సుంచు మల్లేశం,నాయకులు రెడపాక శ్రీనివాస్,బొల్లి నందయ్య, పెరుక బానేష్,చొప్పదండి మల్లేశం,కనకం అంజయ్య,ఏదుల్ల ప్రభాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశిపాక శ్రీనివాస్, దూడ సురేష్, పులిపాక లక్ష్మణ్,నాంపల్లి తిరుపతి,న్యాతరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నోటు బుక్కులు పంపిణీ చేసిన లయన్స్



రామడుగు, జూన్ 26 (యదార్థవాది): రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలోని లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ లయన్ గుర్రం శ్రీనివాస్ జన్మదిన పురస్కరించుకొని పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కర్ర శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రజలకు లైన్స్ క్లబ్ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్ర ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి మధుసూదన్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మోహన్, బేతి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బారావు, తిరుపతి, రమేష్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ ప్రసాద్ కు ఎమ్మెల్సీ అభినందనలు



**తాండూరు, జూన్ 26 (యదార్థవాది):** బషీరాబాద్ మండల నావంద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలు బషీరాబాద్ మండల కేంద్రంలోని తన నివాసంలో తన కుటుంబ సభ్యులు ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ తో ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి పాల్గొని అజయ్ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో జన్మదిన వేడుకల్లో పాల్గొని అజయ్ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భూపాల్ కు వెళ్లిన బిజెపి శ్రేణులు

### మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమానికి హాజరు



**కరీంనగర్, జూన్ 26 (యదార్థవాది):** ప్రధాని మోడీ పాల్గొనే మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ పరిధి నుండి ఎంపికైన పలువురు మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్ కు బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. భూపాల్ కు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు మాట్లాడుతూ మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రసంగం మంగళవారం ఉందని, ఇట్టి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం సంతోషకరంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉదయం 11గంటలకు వివిధ మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతుందని, బిజెపి శ్రేణులను ఉద్దేశించి, పార్టీ బలోపేతం కోసం ప్రధాని మోడీ చేసే సూచనలను, ప్రసంగాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని ఈ సందర్భంగా కోరారు. భూపాల్ వెళ్లిన వారిలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని బిజెపి నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బల్బీర్ సింగ్,ఈసారి జశ్వంత్, ఉప్పరపల్లి శ్రీనివాస్,ఇసపల్లి మహేష్,ప్రవీణ్ రెడ్డి,వేణు, నిఖిల్ కు ఉన్నారు.

## జెడ్పి సిఈఓ ను ఆహ్వానించిన ఎంపీపీ



**రామడుగు, జూన్ 26 (యదార్థవాది):** రామడుగు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ హాల్లో మంగళవారం జరిగే సర్వసభ్య సమావేశానికి జెడ్పి సీఈవో ప్రియాంకను రామడుగు ఎంపీపీ కలిగేటి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి జెడ్పి సీఈఓతో పాటు చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్ హాజరవుతున్నారని, జిల్లాస్థాయి, డివిజనల్ స్థాయి నుండి కూడా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి శాఖపరమైన చర్యల కోసం నివేదించనున్నట్లు తెలిపారు.

## బాలాపూర్ లో బిజెపి ప్రచారం



**బాలాపూర్, జూన్ 26 (యదార్థవాది):** దేశంలో గత 65 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ప్రధాని మోడీ తొమ్మిది ఏళ్ల పాలనలో జరిగిందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. పార్టీ తలపెట్టిన మహా జన్ సంపర్క్ యాత్ర ఐదవ రోజు లో భాగంగా బాలాపూర్ గ్రామంలోని 349, 350 భూత్ లలో భూత్ అధ్యక్షుడు పి సుధాకర్, ఎం ప్రభాకర్ రెడ్డి ల ఆద్వర్యంలో ఇంటింటికి తిరిగి మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా దేశాన్ని బలోపేతం చేసి 11 నుండి ఐదవ స్థానంలోకి తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామిడి శేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,కరుణాకర్, నరేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెల్త్ మిషన్.. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్




**తిరుపతి, జూన్ 26 (యదార్థవాది) :** నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్నటువంటి ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గిరిబాబు, ఏపీఎన్జీవో తిరుపతి శాఖ అధ్యక్షులు సురేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తిరుపతిడిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిబాబు,సురేష్ బాబు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్నటువంటి ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి పేద ప్రజలకే వైద్యాన్ని అందిస్తున్నారన్నారు.వీరు కోవిడ్ సమయంలో ఒక వెన్నుముకలాగా పని చేశారని వీరిని తక్షణం రెగ్యులర్ చేయాలని కోరారు. ఢిల్లీ,హర్యానా,పంజాబ్, హిమాచల్ ప్రదేశ్,ఒడిశా, అస్సాం రాష్ట్రాల్లో నేరుగా రెగ్యులర్ చేశారని, అదేవిధంగానేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను ఖచ్చితంగా రెగ్యులర్ చేయాలని తెలిపారు. వన్ టైం మెజర్ ట్రాన్స్ఫర్ పరస్పరఒప్పందంబదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు,ఎన్హెచ్ఎం ఉద్యోగులు, స్టాఫ్ నర్స్లు ల్యాబ్ టెక్నీషియన్లు,ఫార్మసిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై పోలీసుల హింస ఎక్కువైంది

- ఎన్ని దురాగతాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి స్పందించడం లేదు
- న్యాయం కోరుతూ చేపట్టిన ఆందోళనలో వీసీకే పార్టీ నేతల ఫైర్





**చిత్తూరు, జూన్ 26 (యదార్థవాది):** జగన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులపై పోలీసుల హింస ఎక్కువైందని, ఎన్ని దురాగతాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి గాని, దళిత హోం మంత్రి గాని, దళిత ఉప ముఖ్యమంత్రి గాని స్పందించడం లేదని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ మండిపడ్డారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి జిల్లా నుండి కొందరు దళితుల్ని చిత్తూరు జిల్లా పూతలపట్టు పోలీసులు దొంగతనం ఆరోపణపై తీసుకొచ్చి, జైభీమ్ సినిమా తరహాలో చిత్రహింసలు పెట్టారు. అయితే ఇదంతా తూతూ మంత్రంగా చేశారని, బాధితులకు జరిగిన అన్యాయంపై న్యాయ విచారణ జరిపించి, బాధ్యులైన పోలీసులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం వీసీకే పార్టీ కార్యకర్తలు, నాయకులు చిత్తూరు కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనకు చెన్నై నుండి వీసీకే పార్టీ తెలుగు రాష్ట్రాల ఇంచార్జి బాలసింగం విచ్చేశారు. తమను లైంగిక వేధింపులకు గురిచేశారని, కుల దూషణలు చేశారని, కారం పూసిన కర్రలను మర్మాంగాలలో గుచ్చి హింసించారని, ఇనుప రాడ్లతో కొట్టారని కృష్ణగిరి జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వాంగ్మూలంలో బాధిత మహిళలు కన్నీటి పర్యంతమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పూతలపట్టు పోలీసుల దుశ్చర్యపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు కాంపెంజేషన్ ఇచ్చి న్యాయం చేయాలని అయన డిమాండ్ చేశారు. ఇసుక దొంగలు, మట్టి దొంగలు, చెట్ల దొంగలు, రాళ్ళ దొంగలు, నీళ్ల దొంగలు రాష్ట్ర సంపదను యేదేచ్చగా దోచుకుంటూ రాష్ట్రాన్ని దొంగల రాజ్యంగా మార్చారాని, వీరిపై ఎందుకు కేసులు పెట్టలేదని, ఎందుకు చిత్రహింసలు పెట్టలేదని విమర్శించారు. పూతలపట్టు ఘటనపై వెంటనే న్యాయ విచారణకు ఆదేశించి, బాధితులకు కాంపెంజేషన్ ఇవ్వాలని, జాప్యం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్మిస్తామని, ఢిల్లీ వరకూ ఉద్యమాన్ని తీసుకెళ్తామని, వీసీకే పార్టీ ఎంపీలు డాక్టర్ తిరుమావళవన్, డాక్టర్ రవికుమార్ల ద్వారా పార్లమెంటులో ఆందోళన చేయిస్తామని శివప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు. నిరసన పూర్తయిన తర్వాత వీసీకే పార్టీ నేతలు జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉలగనాధన్ గణపతి, తమిళనాడు వీసీకే నేతలు నీలవనత్తన్ నెలవన్, దళపతి సుందర్, వీసీకే రాష్ట్ర నాయకులు ముత్యాల మోహన్, పాలకుంట శ్రీనివాసులు, తిరుపతి జిల్లా కన్వీనర్ మహేష్ లతోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వీసీకే పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో డిజిటల్ పాఠాలు

### ప్రధానోపాధ్యాయులు కే.ఆరాధన



**తాండూరు, జూన్ 26 (యదార్థవాది):** మనోవిజ్ఞాన శాస్త్రం ఆధారంగా చిత్రాలు, వీడియోల ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని పొంది పాఠ్యాంశాలను అధిక రోజులు మదిలో గుర్తుంచు కుంటారని ఉపాధ్యాయులు ప్రకటించారు. పాఠ్యాంశం బోధనకు అవసరమగు మెలకువలను సులభంగా సరళంగా విద్యార్థులు నేర్చుకోగలుగుతారని, 'మనో విజ్ఞాన శాస్త్రం' తెలుపుతున్న విధానాన్ని అనుసరించి సులభంగా, సరళంగా మదిలో అధిక రోజులు అన్వయించుకునే విధంగా రంగురంగుల ఆకర్షణ కలిగే చలనచిత్రాల ద్వారా బోధన సమర్థవంతంగా జరుగుతుందనే సదుద్దేశంతో పాఠ్యాంశాలను, చిత్రాలు, వీడియోలతో అవసరమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ తెరలతో కూడిన సామాగ్రిని "మన ఊరు మన బడి "కి మంజూరైన జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు విద్యాశాఖ ఉన్నత అధికారులు పంపిణీ చేయడం జరిగింది. తాండూరు పట్టణ పరిధిలోని పాత తాండూరు పరిధిలోని ప్రభుత్వ ఉన్నత నెంబర్ 2 ఉర్దూ మాధ్యమం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే.ఆరాధనా ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఈనెల 20వ తేదీన తెలంగాణ విద్యా దినోత్సవం పురస్కరించుకుని డిజిటల్ బోధన తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.ఆరాధన మాట్లాడుతూ 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ టీవీ తెర ద్వారా బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ తెర ద్వారా బోధన సులభంగా బోధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చాలా సులభంగా, స్పష్టంగా పాఠ్యాంశాలు మదిలో గుర్తుండిపోతాయని వారు వివరించారు. ఈ నూతన విధానాన్ని బోధనలో తీసుకురావడం, చాలా మంచి పరిణామం అని వారు సంతోషం వ్యక్తం చేశారు. తక్కువ సమయంలో అధిక పాఠ్యాంశాలను, ఉపాధ్యాయులు బోధించవచ్చునని వెల్లడించారు. విద్యార్థులు అధిక అంశాలను తక్కువ సమయంలో నేర్చుకోవడానికి వీలుంటుందని స్పష్టం చేశారు. ఈ బోధన ప్రక్రియలో విద్యార్థులకు ఉదాహరణలతో, సంక్షిప్తంగా పాఠ్యాంశాల బోధన నేర్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు దృశ్య రూపంలో చూడడంతో తేలికగా అర్థం అవుతుందన్నారు. దీంతో విద్యార్థులు నూతన ఉత్సవంతో డిజిటల్ పాఠాలను వింటున్నారని వివరించారు.

## ముంపు బాధితులను ఆదుకోవాలి



**ముస్తాబాద్, జూన్ 26(యదార్థ వాది) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో చింతల చెరువు ముంపు బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి భాద నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లన్న సాగర్ కాలువ ద్వారా చీకోడ్ గ్రామంలోని చింతలచెరువు నింపడం వలన దాదాపు 150 ఎకరాల భూమి నీటిలో మునిగిందని భూమి కోల్పోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని రైతులకు మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో ఏవిధంగా అయితే నష్టపరిహారం చెల్లించారో అదే ప్రకారం మా గ్రామాన్ని గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగని పక్షంలో రైతులకు న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటూ బాధిత రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని తెలిపారు.

## రాజీవ్ క్విజ్ కాంపి పై అవగాహన



**బోధన్, జూన్ 26 (యదార్థవాది):** ఎడపల్లి మండలంలోని ఎంఎస్ ఫారం గ్రామంలో సోమవారం రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కంపటీషన్ పై అవగాహన కార్యక్రమాన్ని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రైతు సంఘ అధ్యక్షులు లింగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ గురించి యువతకు అర్థమయ్యేలా వివరించారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా, తెలంగాణ యువ శక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ జరుగుతుందన్నారు. 60 ప్రశ్నలు, 60 నిమిషాలు ఈ ఆన్ లైన్ పరీక్ష 02 జూలై, 2023 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత అంతా ఈ పరీక్షకు రిఫరల్ కోడ్ 1076 ను వాడి రిజిస్టర్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ వెబ్ లింక్ తో కూడిన ఎస్ఎంఎస్ ను పొందడానికి 7661899899 అనే నెంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు కోసం 9603333533 నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రైతు సంఘ అధ్యక్షులు లింగం, నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నవీన్, రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి, మోహన్ రెడ్డి, నేహాల్, రూపేష్, విజయ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలను.. అడవుల నుండి గెంటేసేందుకు కుట్ర

- అర్హులందరికీ డబుల్ ఇండ్లు ఇవ్వాలి
- అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేస్తాం
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



**సూర్యాపేట, జూన్ 26 (యదార్థవాది):** రాష్ట్రంలో అర్హులందరికీ రెండుగదుల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం మున్యా నాయక్ తండా గుండా మండలంలో కొనసాగుతుంది. విక్రమార్కకు గ్రామం మొత్తం ఎదురెళ్లి ఘన స్వాగతం పలికారు. సోమవారం మున్య నాయక్ తండాలో భట్టి మాట్లాడుతూ,వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని, కాంగ్రెస్ ప్రభుత్వమేనని అప్పుడు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు, వంద రోజులు పనికి వెళ్లే వారికి,నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇ చ్చారు.అంతేకాకుండా ఇంట్లో ఉండే ఇద్దరు ముసలవ్వలకు,తాతకు వృద్దాప్యాపింఛన్ ఇస్తామని, ప్రభుత్వం వచ్చిన తొలిఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు.నిరుద్యోగులకు నెల కు రూ.4వేలు నిరుద్యోగల భృతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.చదువుకున్న బిడ్డలకు కొలువులు లేవు, ఇండ్లు లేవు,గ్యాస్ ధర కొనేట్లు లేవంటూ గ్రామస్తులు భట్టికి తెలిపారు.నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా నిర్మించిన కాకతీయ కాలువ ఎక్స్ టెన్షన ఫేజ్ 2 కాలువ ద్వారా నీళ్లు వస్తున్నాయని తెలిపారు.ఆదివాసీలు,అడవి బిడ్డల కోసం పోడు భములు చట్టాన్ని తీసుకువచ్చింది యూపిఏ ప్రభుత్వం అని భట్టి అన్నారు.అడవి వారిది,అడవి మీద హక్కులు కూడా వారివేనని యూపిఏ ప్రభుత్వం చట్టాలు తీసుకువచ్చిందనీ,ఈ చట్టాలను అమలు చేయకుండా అడవిలో పుట్టి, అడవిలో పెరిగి,అడవిలో కలిసిపోయే ఆదీవాసుల హక్కులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాస్తోందని విక్రమార్క మండిపడ్డారు.రాష్ట్రంలోని ఆదవి బిడ్డలను అడవి నుంచి బయటకు వెళ్లగొట్టేలా కెసిఆర్ ప్రభుత్వం క్రూరమైన కుట్రపూరితమైన వైఖరిని తీవ్రంగా ఖండించారు. మరో నాలుగు నెలల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు పెద్ద ఎత్తున ఆదివాసీలకు భూమిపైనా,అడవి పైన హక్కులను వారికే ధారదత్తం చేసే నిర్ణయాలు తీసుకుంటామని అంతేగాక అటవీ హక్కుల చట్టాన్ని తూ.చా తప్పకుండా అమలు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,వేనారెడ్డి,కౌన్సిలర్ శ్రీనివాస్,చింతమల్ల రమేష్, భగవాన్,బాణోత్ సుజాత, బానోత్ దుర్గాబాయి, దేవిక, బానోత్ ప్రమీల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత.. ఏంజిల్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు




**కరీంనగర్, జూన్ 27 (యదార్థవాది)** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాసవి వనిత ఏంజెల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయ అస్తమయ సేవలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద రైతులకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, పదిమంది మహిళలకు చీరలు, పలు వీధులలో సిమెంట్ బెంచీలతో పాటు రైతులకు పిచికారి డబ్బాలను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు సేవా కార్యక్రమాలును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ శ్రీలత, మంజుల అరుణ, కాశెట్టి సంతోష్ ఎల్లంకి ప్రదీప్ శ్రీనివాస్ నాగరాజు రాచమల్ల గాయత్రి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ విశ్వ విద్యాలంతో.. ఎస్వి వైద్య కళాశాల ఒప్పందం



**తిరుపతి, జూన్ 26 (యదార్థవాది):** తిరుపతి ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయంతో ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థుల కోసం పరస్పర ఒప్పంద పత్రాలు మొట్ట మొదటిసారిగా ఒప్పందం చేసుకుంటున్న ఎస్వి వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్. వి.పద్మనాభ రెడ్డి, రిజిస్టర్ వెటర్నరీ విశ్వవిద్యాలయం డాక్టర్. ఏ రవి. వైస్ ఛాన్స్ లర్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఎస్వీ వైద్య కళాశాలతో పరస్పర ఒప్పందం కుదుర్చుకోవడం జరిగినది. ఈ ఒప్పందం వల్ల వెటర్నరీ విద్యార్థులకు, వైద్య విద్యార్థులకు పారామెడికల్ విద్యార్థులకు, సైంటిస్ట్ టెక్నాలజిస్ట్, ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్. ఎక్ఛేంజ్ ఆఫ్ సైంటిఫిక్ లిటరేచర్, ఇన్ఫర్మేషన్ అండ్ మెథడాలజీ. డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ కొలాబరేటివ్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, లైబ్రరీ, లేబరేటరీ, స్మాల్ అనిమల్ హౌస్, రీసెర్చ్ స్టేషన్, వెటర్నరీ వైద్య విద్యార్థుల కోసం పారామెడికల్ విద్యార్థులు కొరకు ఈ ఒప్పందాన్ని ఐదు సంవత్సరాల వ్యవధి కాలం వరకు పరస్పర ఒప్పందం చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ వి. వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు వెటర్నరీ సబ్జెక్టు మీద కూడా కొంతవరకు అవగాహన పెంచుకునే నిమిత్తం, జంతువుల మూలాలు గురించి తెలుసుకోవడం కోసం పరిశోధనల నిమిత్తం, ఈ ఒక్క ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయంతో పరస్పర ఒప్పందం చేసుకోవడం జరిగినది. దీనివలన వెటర్నరీ విశ్వవిద్యాలయంలో ఉన్న అడ్వాన్స్ రీసెర్చ్ లేబరేటరీ నీ వైద్య విద్యార్థులు కూడా ఉపయోగించు కొనవచ్చునని తెలిపారు. ఒప్పందం వల్ల జాయింట్ రీసెర్చ్, టీచింగ్, ఎక్స్టెన్షన్ ప్రోగ్రామ్స్, ట్రైనింగు ఇవ్వడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) డాక్టర్ వెంకటేశ్వర్లు, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ కిరీటి, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ. వీర కిరణ్ పాల్గొన్నారు.

## వాచ్ మెన్.. మృతదేహానికి మేయర్ నివాళులు



**బాలాపూర్, జూన్ 26,(యదార్థ వాది) :** బడం గ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాచమెన్ దండుగుల సత్తయ్య ఆనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి ఆయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదారిచ్చారు. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ బాలు నాయక్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మార్ల బాబు, పరికుప్పల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com